
శ్రీ ఉదయ్ ఆర్ట్ పిక్చర్స్
సమాజానికి
సవాల్
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: యస్.పి. వెంకన్నబాబు
దర్శకత్వం: యస్.పి. రాజారాం, B.Sc.D.F.T.

— [illegible] —

కృష్ణ

త్యాగరాజు

అల్లు రామలింగయ్య

రావు గోపాలరావు

జగ్గయ్య

శ్రీదేవి

జానకి

ఎస్. వరలక్ష్మి

సీడెడ్ – కడప శివశంకర్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్

చిత్తూరు – తిరుపతి : నవభారత్ ఫిలింస్

నైజాం – సికింద్రాబాద్ : శ్రీనివాసా ఫిలింస్

మైసూర్ : విజయకృష్ణా మూవీస్

ఒరిస్సా : సాయిలక్ష్మి ఫిలింస్

"స మా జా ని కి స వా ల్"

— క థా సం గ్ర హం —

రంగన్న బందిపోటు దొంగ. తన గూండా అనుచరులతో తుపాకీలు కాల్చి ప్రజల్ని బెదిరించి, హింసించి దోచుకునేవాడు. అయితే అతని జీవితంలో ఒక గొప్ప మలుపువచ్చి, ఆ బందిపోటుకాస్తా సాధుపుంగవుడై పోయాడు.

అతనయితే మారాడు తాని, ఈ సమాజం అతని దుశ్చర్యల్ని. హింసాకాండని మరచిపోలేదు. దాని నీతి సూత్రాలు దానికున్నాయి.

చేసిన తప్పులకి, ప్రాయశ్చిత్తం అనుభవించినా యీ సమాజం శిక్షించందే వదలదు. మనిషి మంచివాడైనా అతని మనుగడమీద దెబ్బ తీస్తుందీ సమాజం—

జమీందారు రాజశేఖరం, భూషణం, వరాలయ్యల అమానుషాలతో రెండు నాలుకలుగా చెలామణీ అవుతున్న యీ సమాజానికి సవాల్‌గా రంగన్నకొడుకు విజయ్ రంగంలోకి వచ్చాడు.

చట్టం అతని ధ్యేయం!

చట్టం విరుద్ధం అతని గమ్యం!

ఈ ప్రతీకారానికి ప్రతిఫలం ఏమిటి?

ఏది ఒప్పు? ఏది తప్పు?

రండి – చూడండి – మీరే నిర్ణయించండి.

— పాటలు —

పాట 1   రచన : వేటూరి సుందరరామమూర్తి

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

అతడు : నడిచే ఓ అందమా
పరుగే నీ పందెమా
పంచగంటి పడుచువాణ్ణి
ఎండకంటి చూపువాణ్ణి
అంటుకోవు జంటకావు పంతమా ||నడిచే||

ఆమె : నడకే నా అందమూ
పరుగే నీ కోసమూ
మల్లెపూల మనసుదాన్ని
వెన్నెలవంటి చిన్నదాన్ని
అంటుకుంటే అంతులేని తాపమూ ||నడకే||

అతడు : నీ అడుగుల్లో హంసధ్వని రాగమున్నది
అది నీకూ నాకూ ఏక తాళమైనది

ఆమె : నీ పలుకుల్లో పసుచురనం పల్లవైనది
అది నాలోని లోవలపు వెల్లువైనది

ఇద్దరు : చూపుల సడిసడి
అడుగులు తడబడి
మనసులు ముడి పడితే అందమూ రాగబంధమూ

అతడు : నీ పిలుపుల్లో అష్టపదుల వలపులున్నవి
నవమోహన భావులై అవి పలుకుతున్నవి

ఆమె : నీ చూపుల్లో వెన్నెల మునిమాపులున్నవి
అవి ఎండల్లో విరిమల్లెల దండలైనవి
అడుగులు దూరమై ఎడదలు చేరువై
వయసులు గుడికడితే అందమూ ప్రేమబంధము ||నడిచే||

పాట 2   రచన : వేటూరి సుందరరామమూర్తి

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

అతడు : ఆనంద మానంద మాయెనే
మా సీతమ్మ పెళ్ళికూతురాయెనే

మా రామయ్య పెళ్ళికొడుకాయెనే
ఆచూపు ఈచూపు చుట్టాలు కాగా
అతడు : ఆ చూపు ఈ చూపు చుట్టాలుకాగా
ఆమె ఆకంటి కీ కన్నె కట్నాలు తేగా -
ఇద్దరు : కల్యాణమే వైభోగమే -
అతడు : మురిపాల ముంగిళ్ల లోన
ఇరువురి సరసాల వందిళ్ళలోన
ఆమె : కనుచూపు కౌగిళ్ళలోన
సడిలేని సరసాల సందెళ్ళలోన
అతడు : ఆమేను యీ మేను మేళలుగా
ఆమె : తాకీ తాకని వలపు తాళాలుగా
ఇద్దరు : కల్యాణమే వైభోగమే ॥ఆనంద॥
ఆమె : సీతకు ప్రాణం రామయ్య
అతడు : దశరథ రాముని బాణం సీతమ్మ
లంకకు చేటు సీతమ్మ
ఆమె : రక్కసి మూకలకే పోటు రామయ్య
అతడు : సీతమ్మ రామయ్య కల్యాణమే
ఆమె : లోకానికే నిత్య కల్యాణమే
ఇద్దరు : కల్యాణమే వైభోగమే ॥ఆనంద॥

పాట 3 రచన : డా. సి. నారాయణరెడ్డి
పాడినవారు . శైలజ

వద్దు వద్దంటున్నా వయసొచ్చింది
పసుచోళ్ళతో పెద్ద బెడదొచ్చింది
ఏం చేయను ఏడ చావను
ఓయ్ బావలు ఓయ్ మావలు
పచ్చగడ్డి కొయ్యబోతే పాలేరు కన్నుకొట్టే
సరుకులు కొనబోతే షావుకారు కొంగుబట్టే


గుళ్ళో పూజారి నా కళ్ళల్లోకి చూడబట్టే
ఇంట్లో నా అక్క-మొగుడు ఏదో వంకతో తాకబట్టె
ఏం చేయను అబ్బ ఏడ చావను
ఓయ్ బావలూ ఓయ్ మావలూ
పడుచోడు కనబడితే
పాడు మనసు ఆగదాయె
పదిమందిలో వున్నా పైటకొంగు నిలవదాయె
వుండుండి వళ్ళంతా
వులుకేదో మొదలాయె
ఎందుకొచ్చిన పీడ వయసు
ఏమేమో చేసి పోయే ॥వద్దు వద్దంటున్నా॥

పాట 4 రచన : డా. సి. నారాయణరెడ్డి
పాడినవారు బాలసుబ్రహ్మణ్యం

చీరలమ్మా చీరెలు వన్నె వన్నెల చీరెలు
వెంకటగిరి చీరెలు ధర్మవరం చీరలు కంచి పట్టు చీరెలు గద్వాలు చీరలు
కన్నెలకైనా, అమ్మలకైనా కన్ను చెదిరే చీరలు
ఆవ్వైనా ఈ చీర కట్టుకుంటే పదహారేళ్ళ పడుచల్లే వుంటుంది
కన్నె పిల్లైన ఈ చీర కట్టుకుంటే పెద్ద ముత్తయిదువల్లె వుంటుంది
అకతాయి భామలను ఆదుపున పెట్టే చీర ఇది
ఒళ్ళు తెలియని పడుచులకు ఒదుగులు నేర్పే చీర ఇది
ప్రేయసికీ చీర నందించు ప్రియుడు తీయని ప్రేమకు సూచనగా
చెల్లాయికీ చీర నందించు అన్నయ్య చల్లని మమతకు దీవెనగా
పుట్టిన రోజైనా, తాళి కట్టిన రోజైనా ప్రతి వనిత కొత్త చీర
కడుతుంతి - మనసారా

సాంకేతిక నిపుణులు

మాటలు	జంధ్యాల
పాటలు	వేటూరి సుందరరామమూర్తి, సి. నారాయణరెడ్డి
నేపథ్య గాయకులు	పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం ఎస్. పి. శైలజ
కళ	కె. రామలింగ్
నృత్యాలు	శ్రీనివాస్
కంపెనీ ఛీఫ్ మేకప్ మెన్	సి. మాధవరావు, ఎ రామకృష్ణ
కాస్ట్యూమ్స్	ఎస్. సుబ్బారావు
స్టిల్స్	బౌనా
పబ్లిసిటి	లక్ష్మీ పబ్లిసిటి
పబ్లిసిటి ఇన్‌ఛార్జి	మోహన్‌కుమార్
పబ్లిసిటి డిజైన్స్	ఈశ్వర్
ఆఫీస్ మేనేజర్స్	డి. ఎస్. ప్రసాద్, బి. కాం., యం. జగన్ మోహన్, బి. కాం.,
ప్రొడక్షన్ కంట్రోలర్	బత్తుల నాగేశ్వరరావు
ప్రొడక్షన్ మేనేజర్	రంగనాథం సూరపరాజు
స్టంట్స్	రాఘవులు, రాజు
కూర్పు	సి. జగదీష్, ఎస్. ఐ సి. ఎ
అసోసియేట్ డైరెక్టరు	రామచంద్రరావు, రాయప్రోలు గోపి,
అసిస్టెంట్ డైరెక్టర్	జగన్నాధరావు, చంద్రశేఖర్, మోహన్‌దాస్
ఫొటోగ్రఫి	పుష్పాల గోపీకృష్ణ, డబ్ల్యు. ఐ. సి. ఎ
స్టూడియో	వాహిని, ప్రసాద్, ఏ. వి. య
రికార్డింగ్ అండ్ రీరికార్డింగ్	విజయాగార్డెన్స్, వాహి
ఔట్‌డోర్ యూనిట్	శారదా ఎంటర్ ప్రైజ్
ప్రొసెసింగ్ అండ్ ప్రింటింగ్	ప్రసాద్ కలర్ లెబో


శ్రీ ఉదయ్ ఆర్ట్ పిక్చర్స్
సమాజానికి సవాల్
సంగీతం: కె.వి. మహదేవన్
యస్.పి. వెంకన్నబాబు
దర్శకత్వం: యస్.పి. రాజారాం